మాధవా నను మఱచినావా
శ్రీధరా మరి గుఱుతులేనా
రాధ గాథలు బాధలేనా
రాధ బ్రతుకిక చేదుమయమా

౧. రాధ మదియను పాలకడలిని
మురళి రవముతో చిలికి చిలికి
రాగ సుధను వెలికి తీసిన
రమ్య మూర్తి రావ మరల

౨. ఆశ చూపి మనసుదోచీ
అనదగా నను వదలినావా
కరుణ చూపగ సమయమిదియే
తరలి రావా పరమపురుషా